క్లుప్తంగా

చెత్తవేసి జీపీ కార్మికుల నిరసన



జూలపల్లి: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం దారిలో ప్రధానరోడ్డును అనుకొని పదేళ్ల క్రితం పంచాయతీ అనుమతి తీసుకోకుండా ఇంటిని నిర్మించిన ఎల్కపెల్లి రాజేందర్ ఇంటిముందు కార్మికులు చెత్త వేసి నిరసన తెలిపారు. ప్రస్తుత పాలక వర్గం ఎన్నిసార్లు చెప్పినా వినకుండా ఇతరులకు అద్దెకు ఇస్తూ పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని సోమవారం జీపీ సిబ్బంది గ్రామంలో సేకరించిన చెత్తను ఇంటి ముందు వేసి నిరసన తెలిపారు.

పార్టీ అధిష్టానం ఆదేశాలతో..

గోదావరిఖని: అధిష్టానం ఆదేశాలతో రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు వెళదామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కొంతమంది నాయకులు సిద్ధపడడం, వారితో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చర్చలు జరిపారన్నారు. పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆదేశించారని, ఇందులో ఏలాంటి లోపాయికారి ఒప్పందాలు లేవన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఎదుర్కొనేందుకు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. సోషల్ మీడియాలో పార్టీ నాయకులు, కార్యకర్తలపై అసత్యపు ప్రచారాలు చేస్తే చట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి కృషి

సుల్తానాబాద్‌రూరల్: నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి కృషిచేస్తానని ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్‌లో రేణుకా ఎల్లమ్మ ఆలయనిర్మాణం పనులు జరుగుతుండగా సోమవారం ఎమ్మెల్సీ సందర్శించి ఆలయనిర్మాణానికి కృషిచేస్తానన్నారు. సర్పంచ్‌లు స్వరూప, సాగర్‌రావు, ఉపసర్పంచ్ రామారావు, గౌడ సంఘం నాయకులు బాణయ్య హరీశ్, శ్రీనివాస్, రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల్లో తప్పులు సరిచేయండి

సుల్తానాబాద్: రెవెన్యూ అధికారుల తప్పిదంతో రికార్డుల్లో ప్రభుత్వభూమి అని పడడంతో రిజిస్ట్రేషన్ కావడం లేదని వెంటనే రికార్డులను విచారణ చేసి మార్చాలని బీఆర్‌ఎస్ నాయకులు అనుమాండ్ల బాపూరావు కోరారు. సోమవారం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో పరిసరాలను స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలించింది. బృందం సభ్యుడు సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్‌కాలనీ, ఎస్సీకాలనీ, ప్రధానరోడ్ల వెంట పరిసరాలు, మూత్రశాలలు, మరుగుదొడ్ల వాడకం తెలుసుకున్నారు. సర్పంచు సామ మణెమ్మ, డీఆర్‌డీవో శ్రీధర్, అడిషనల్ డీఆర్డీఏ సునీత, ఈజీఎస్ ఏపీడీ సత్యనారాయణ, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో వాజిద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, ఏఎంసీ డైరెక్టర్ పదవికి రాజీనామా



రాజీనామా పత్రం చూపుతున్న వేణు

కమాన్‌పూర్: మండలంలోని పెంచికల్‌పేటకు చెందిన అనవేన వేణు బీఆర్‌ఎస్, కమాన్‌పూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పదవికి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి ఆయన తన రాజీనాయ పత్రంను విడుదలచేశారు. బీఆర్‌ఎస్‌కు చెందిన వారు తన ఇంటిపై దాడి చేశారని ఈ విషయాన్ని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తెలిపిన పట్టించుకోలేదన్నారు. బీసీ బిడ్డను అంటూనే బీసీలపై దాడులు చేస్తున్న జెడ్పీ చైర్మన్ పట్టించుకోవడం లేదన్నారు. మనస్తాపంతో పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

ముత్తారం: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఈనెల 18న మండలకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ తేజగౌడ్ తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన గౌడకులస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయ్‌గౌడ్, సంపత్, మధుకర్, తిరుపతి, చంద్రమౌళి, శ్రీనివాస్, స్వామి, కుమార్, లాలయ్య, సుధాకర్, కిరణ్‌లు ఉన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్‌లో అద్భుతాలు

జిల్లా విద్యార్థుల ప్రతిభ



విక్రమ్, సెంటినరీకాలనీ



పల్లెరాజు, రాయదండి, అంతర్గాం

పెద్దపల్లిరూరల్: ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు అద్భుత ప్రదర్శనలిచ్చి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చారని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రశంసించారు. టీఎస్ఐసీ నిర్వహిస్తున్న వినూత్న ఆవిష్కరణలు ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో ఈ ఏడాది జిల్లాకు చెందిన విద్యార్థి, యువ టెక్నోక్రాట్ ప్రదర్శనలతోపాటు మరో రెండు ఎగ్జిబిట్స్ ఉత్తమంగా నిలిచాయన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలో జిల్లాకు చెందిన నాలుగు ప్రదర్శనలకు బహుమతులు దక్కాయని తెలిపారు. రామగిరి మండలం వాణి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి టి.విక్రం రూపొందించిన 'రైతుకాంతి' వ్యవసాయదారులకు ఉపయోగపడుతుందని, గోదావరిఖనికి చెందిన యువ టెక్నోక్రాట్ బి.భగత్ ప్రశాంత్ తన ఉత్తమ ప్రదర్శనల ద్వారా ఇప్పటికే నాలుగుమార్లు సత్తా చాటారని ప్రశంసించారు. అంతర్గాం మండలానికి చెందిన పల్లె రాజు పౌల్ట్రీ రైతులకు ఉపయుక్తమైన 'కోడిగుడ్ల పొదుగుడు' సాధనాన్ని రూపొందించి విజేతగా నిలిచారన్నారు. మంథనికి చెందిన యువ ఇంజినీర్ మూల శశిరత్ రెడ్డి తన మదిలో మెరిసిన ఆలోచనతో డీజిల్ స్థానంలో బ్యాటరీతో నడిచే 'ఎలక్ట్రానిక్ ట్రాక్టర్' ను రూపొందించి ఈ ప్రదర్శనకు ఎంపికయ్యారని తెలిపారు.

కులవృత్తుల ప్రోత్సాహానికి రూ.లక్ష సాయం



చెక్కులు అందిస్తున్న పుట్ట మధు

మంథని: కులవృత్తులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం రూ.లక్ష సాయం అందిస్తోందని, వాటితో లబ్ధిదారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని జెడ్పీ చైర్మన్ పుట్టమధు అన్నారు. మంథని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన 160 మంది బీసీ, ఎంబీసీ వర్గాలకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అధికశాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను మభ్యపెట్టిన గత పాలకులు వారి ఓట్లతో అధికారం అనుభవించారని, వారికి చేసింది ఏమీలేదన్నారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే డబ్బుతోనే ప్రభుత్వ పథకాలు నడుస్తున్నాయని, ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అందించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకే కుటుంబం మంథని నియోజకవర్గాన్ని పాలిస్తూ బానిసలుగా చూస్తోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మంథని ఎంపీపీ పుట్ట మధు, జెడ్పీటీసీ తగరం సుమలత పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు పంపిణీ

మంథనిలోని ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు పుట్టట్రస్టు ఆధ్వర్యంలో జెడ్పీచైర్మన్ పుట్టమధు బస్సుపాస్‌లు పంపిణీచేశారు. ముత్తారానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి కేకేరెడ్డి ఆలోచన మేరకు బస్‌పాస్‌లు ఇప్పించామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ,వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపీపీ కొండ శంకర్, ఎంఈఓ దాసరి లక్ష్మీ, మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, గర్రెపల్లి సత్యనారాయణతో పాటు ఉన్నారు.

సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాజ్‌ఠాకూర్



పరామర్శిస్తున్న రాజ్‌ఠాగూర్

గోదావరిఖని: సింగరేణి ఏరియా ఆసుపత్రిని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అన్నివార్డులు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. చికిత్సపొందుతున్న కార్మిక కుటుంబాలను పరామర్శించారు. ఆయనవెంట నాయకులు ఎం.రవికుమార్, లింగస్వామి, మహంకాళి స్వామి, ముస్తాఫా, నజీం, కౌటం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలివెల్దాం



క్షీరాభిషేకం చేస్తున్న ఫోరం సభ్యులు

మంథని: తెలంగాణ సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌తో ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తరలివెళ్లాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. సోమవారం మంథని ప్రధానచౌరస్తాలో కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం తమ గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉపాధ్యక్షు డు నూనె రాజేశం ఉన్నారు.

విద్యార్థులకు టీషర్టుల పంపిణీ



టీషర్టులు అందిస్తున్న పూర్వవిద్యార్థులు

మంథని: మంథనిలోని జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వవిద్యార్థులు టీ షర్టులను పంపిణీ చేశారు. 2001లో పాఠశాలలో చదివిన విద్యార్థులు గతేడాది విద్యార్థులకు టీ షర్టులు అందించారు. ప్రతీ సంవత్సరం అందిస్తామన్నారు. హెచ్‌ఎం కొమురయ్య, పూర్వవిద్యార్థులు సతీశ్‌కుమార్, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరణ నిరాహారదీక్ష

ఓదెల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో దళితబంధు అర్హులైనవారికి ఇవ్వాలని అమరణ నిరాహర దీక్షను సోమవారం చేపట్టారు. సీపీఐ మండల కార్యదర్శి కొండం స్వామి ఆధ్వర్యంలోచేపట్టిన దీక్షలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అర్హులైన వారందరికి దళితబంధు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సూత్రాల స్వామి, రమేశ్, మల్లేశ్‌లు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



జూలపల్లి: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లోని లబ్ధిదారుల నుంచి వచ్చిన గృహలక్ష్మి దరఖాస్తులను అధికారుల బృందం పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని 13 గ్రామాల్లో ఏడు బృందాలతో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికే వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. దరఖాస్తులు తీసుకోవడం ప్రారంభించిన మూడు రోజుల్లోనే 1,342 దరఖాస్తులను లబ్ధిదారులు సమర్పించారు. మరింత సమయం ఇస్తే మరో వెయ్యి దరఖాస్తులు వచ్చేవన్నారు. ఇప్పటికి తహసీల్దారు కార్యాయంలో ధృవీకరణ పత్రాల కోసం చేసుకున్న దరఖాస్తులు వెయ్యికి పైనే ఉన్నట్లు సమాచారం

మనస్తాపంతో వృద్ధుడు ఆత్మహత్య

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజిపల్లిలో మేకల ఓదెలు (80) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల భార్య అనారోగ్యంతో మృతిచెందగా మనస్తాపం చెంది రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి విఫలమయ్యాడు. సోమవారం ఇంట్లో పైకప్పుకు తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కొడుకు మేకల కనుకయ్య ఫిర్యాదుతో ఎన్టీపీసీ ఎస్సై జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంద్రాగస్టుకు ఏర్పాట్లు పూర్తి





తిరంగా జెండా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, జాతీయ జెండాలు అందిస్తున్న సర్పంచ్ పద్మ

మంథని/ఎలిగేడు/రామగిరి/సుల్తానాబాద్/జ్యోతినగర్/యైటింక్లయిన్‌కాలనీ: పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో పంద్రాగస్టు సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల్లో, సుల్తానాబాద్, జూలపల్లి మండలకేంద్రాల్లో వేడుకల నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధాని మోదీ పిలుపుతో ఇంటింటికి జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి కోరారు. సోమవారం మంథని పట్టణ ప్రధానవీధుల్లో విద్యార్థులతో కలిసి 200 మీటర్ల భారీ జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి చాటాలన్నారు. రామగిరి మండలంలోని కల్వచర్ల , రత్నాపూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు గంట పద్మ, పల్లెప్రతిమ జాతీయ జెండాలు పంపిణీ చేశారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారి ఇంటి పై జాతీయ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని కేంద్రీయ విద్యాలయం ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ స్వాతంత్ర్య పోరాట చిత్రాలను, ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు ఆనాటి స్వాతంత్ర్య పోరాట చిత్రాలను తిలకించారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో హర్‌ఘర్ తిరంగా జెండ కార్యక్రమాన్ని తహసీల్దార్ రామచంద్రరావు, కమాన్‌పూర్ మార్కెట్‌చైర్మన్ దాసరి రాజలింగు ప్రారంభించి జెండాలను పంపిణీచేశారు మొదటిసారి గ్రామానికి వచ్చిన తహసీల్దార్‌కు కమాన్‌పూర్ మార్కెట్‌చైర్మన్ శాలువతో సన్మానించారు.



భారీ జాతీయ జెండాతో బీజేపీ శ్రేణుల ర్యాలీ

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్ అప్పగిస్తున్న సీఐ వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గోదావరిఖని టూటౌన్ పోలీసులు గుర్తించి బాధితుడికి సోమవారం అప్పగించారు. కాలనీకి చెందిన జీడి మహేందర్ తన సెల్‌ఫోన్‌ను చిల్డ్రన్‌పార్క్ సమీపంలో పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదుచేసి ఫోన్‌ను గుర్తించి సోమవారం బాధితుడికి టూటౌన్ సీఐ వేణుగోపాల్ అందించారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని: స్టోర్స్ నిర్వహణపై సోమవారం డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డైరెక్టర్లు బలరాం, ఎన్వీకే. శ్రీనివాస్, సత్యనారాయణరావు, వెంకటేశ్వర్‌రెడ్డి అన్ని ఏరియాల పిట్‌స్టోర్స్, మెయిన్ స్టోర్స్ నిర్వహణపై జీఎంలతో సమీక్ష నిర్వహించారు. స్టోర్స్‌నిర్వహణ, విడిభాగాల వివరాలు తెలుసుకుని అవసరం మేరకు మాత్రమే నిల్వచేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డీజీఎం స్టోర్స్ సుజన్‌మెహ్రా, ఇంచార్జ్ పీఈ విజయ్‌కుమార్, సీహెచ్‌పీ ఎస్ఈ సదానందం పాల్గొన్నారు.

స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌ను కలిసిన జనక్‌ప్రసాద్

గోదావరిఖని: కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్‌ను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సోమవారం కలిశారు. గాంధీభవన్‌లో కలిసి రామగుండం నియోజకవర్గంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ నుంచి తనఅభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వినతిపత్రం అందించారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

రామగిరి: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ -1,2, ఏపీఏ బెల్ట్ క్లీనింగ్ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈనెల 16న జీఎం కార్యాలయం ఎదుట తలపెట్టిన సమ్మెకు మద్దతు పలకాలని కార్మికులను కోరారు. యాజమాన్యం తీరును నిరసిస్తూ జీఎం కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలనికార్మికులను కోరారు. సత్తి రాజయ్య, కొమురయ్య, సతీశ్, శంకర్, రమేశ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

'అగ్రవర్ణాలకు కేరాఫ్ బీఆర్‌ఎస్, బీజేపీ'



బీఎస్పీలో చేరిన ఆయాపార్టీల నాయకులు

ఓదెల: పేదల సంక్షేమానికి బీఎస్పీ అండగా ఉంటుందని అగ్రవర్ణాలకు కేరాఫ్‌గా బీఆర్‌ఎస్, బీజేపీలు నిలుస్తున్నాయని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉషా పేర్కొన్నారు. సోమవారం ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఇంటింటా బీఎస్పీ ఉషా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేసిన అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల కార్యకర్తలు 100మంది పార్టీలో చేరారు.

సంక్షిప్త వార్తలు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు అందించారు. గ్రామానికి చెందిన కాట మంజుల రూ. 21వేలు, గాండ్ల రాజేందర్ రూ. 13,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట చంద్రయ్య, ఎంపీటీసీ కొట్టే సందీప్ గ్రామఅధ్యక్షుడు కొలిపాక సారయ్య, కన్నూరి శ్రీనివాస్, రోడ్డ సంపత్, ఆసం రాజు, ఆర్ల మొగిలి, కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు బీసీబంధు అందించాలి

కమాన్‌పూర్: మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీబంధు వర్తింపజేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో 584 మంది లబ్ధిదారులు బీసీబంధు కోసం దరఖాస్తులు చేసుకుంటే కేవలం 24మందినే గుర్తించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీ బంధు ప్రకటించాలని లేని యెడల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.శీలారపు మల్లయ్య, బూస తిరుపతి, ఇరుగురాళ్ల శేఖర్, అంజి, పెండ్యాల రాజు బొజ్జ సతీశ్, మామిడి రాజు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ అమలు చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న సులాభ్ కార్మికులకు సీఎంపీఎఫ్ అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ నాయకులతో కలిసి సోమవారం ఆర్జీ-2 ఏరియా డిజీఎం పర్సనల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సింగరేణి యాజమాన్యం స్పందించి మిగతా సెక్షన్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల మాదిరిగా అన్ని సౌకర్యాలు అమలుచేయాలని కోరారు. రాజనర్సు, రమేశ్, లింగయ్య, మల్లేశ్, పాల్గొన్నారు.

18న జాబ్‌మేళా

పెద్దపల్లిరూరల్: నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈనెల 18న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ అండ్ చిట్స్, శ్రీరామ్ సిటీ ఫైనాన్స్ గోదావరిఖనిలో పనిచేసేందుకు 15 మార్కెటింగ్ పోస్టులు ఉన్నాయని, 18 నుంచి 28 ఏళ్ల లోపు వారు ఐటీఐలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు 8985336947, 9502642441నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా తాజొద్దీన్ బాబా ఉర్సు వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న భక్తులు

గోదావరిఖనిటౌన్: స్థానిక పర్శురాంనగర్‌లోని హజరత్ తాజొద్దీన్ బాబా, అమ్మ సాహెబ్ చోటా బాబా దర్గా షరీఫ్‌లో తాజొద్దీన్ బాబా 101వ ఉర్సు ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ముందుగా బాబాను పూలమాలలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు గంధం సందల్ నిర్వహించారు. మంగళవారం జెండా పండుగ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్నదానం చేశారు. దర్గా నిర్వాహకులు వెంకటమల్లయ్య, భక్తులు పాల్గొన్నారు.

రామేశ్వరాలయంలో ప్రత్యేక జలంతో పూజలు

సుల్తానాబాద్: మండలకేంద్రంలోని శివాలయంలో మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి రామేశ్వర దర్శనం ముగించుకుని తెచ్చిన జలంతో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం శివాలయంలో వివిధ రకాల పండ్లతో పాటు రుద్రాభిషేకం చేయగా పలువురు భక్తులు స్వామివారికి శేషవస్త్రాలు అందించారు. కార్యక్రమంలో హాజరైన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయకమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ- భాగ్యలక్ష్మి, దంపతులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత దంపతులు పారిశ్రామికవేతల్లు, కొమురవెల్లి వీరభద్రయ్య, మితులాకుమారి పాల్గొన్నారు.

'సోమారపు' మాటలు అర్థరహితం

రామగుండం: ముర్మూర్ పంప్‌హౌజ్‌ను సందర్శించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు అర్థరహితమని బీఆర్‌ఎస్ అంతర్గాం మండల అధ్యక్షుడు తిరుపతినాయక్, ఎంపీపీ దుర్గం విజయ అన్నారు. సోమవారం లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌజ్‌ను సందర్శించి మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమసయంలో చేసిన పనులు ఉన్నాయని ప్రస్తుత ఎమ్మెల్యే చేసిందేమి లేదని అనడం అవివేకమన్నారు. వైస్‌ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, సర్పంచులు బండారి ప్రవీణ్, సందేల దివ్య మల్లేశ్, మేరు గు పోచం దర్శి రాజేశ్, గోలివాడ సమ్మక్క చైర్మన్ గీట్ల శంకర్‌రెడ్డి ఉపసర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న ఏఎన్‌ఎంలు

కాల్వశ్రీరాంపూర్: సెకండ్ ఏఎన్‌ఎంలుగా 16 ఏళ్లగా పనిచేస్తున్నామని తమను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ సెకండ్ ఏఎన్‌ఎంలు సోమవారం కాల్వశ్రీరాంపూర్‌లో తహసీల్దార్ జాహెద్ పాషాకు వినతిప్రతం ఇచ్చారు. కాంట్రాక్టు పద్ధతి రద్దుచేస్తూ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సెకండ్ ఏఎన్‌ఎంలు సరోజన కవిత, సునీత, పద్మ, శోభ, సరిత తదితరులు ఉన్నారు.

చాక్‌పీస్‌పై మువ్వన్నెల జెండా..

ఓదెల: 76వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ చాక్‌పీస్‌పై 10 మిల్లీమీటర్ల ఎత్తుగల జాతీయజెండాను రూపొందించాడు. ఆంగ్ల అక్షరాలతో ఐలవ్ ఇండియా అని చాక్‌పీసుపై సుమారు 5గంటలు శ్రమించి తయారు చేసి రాష్ట్రప్రజలకు పంద్రాగస్టు శుభాకాంక్షలు తెలిపారు.



చాక్‌పీస్‌పై శుభాకాంక్షలు తెలిపిన రజనీకాంత్

వసతుల కల్పనకు సహకారం

పాలకుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తమ సంస్థ తరపున కృషి చేస్తున్నామని ఖుషి ఎన్జీవోసంస్థ తెలంగాణ హెడ్ పార్వతీరెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం జయ్యారం ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మాట్లాడారు. తమ సంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గ పరిధిలోని 5 ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన వసతులను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగానే జయ్యారం ప్రభుత్వపాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లు, ఫర్నీచర్ అందించామని, ఇద్దరు ఉపాధ్యాయులను సైతం నియమించి వారికి బోధనా రుసుం తమ సంస్థ ద్వారా చెల్లిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముక్కెర శ్రీనివాస్, వైద్య నరేశ్, తోట ప్రశాంత్, అన్నం కృష్ణ, గాదె సుధాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.